VIKRAM PRODUCTIONS
MADRAS
విక్రమ్ ప్రొడక్షన్స్ వారి
నిర్మాత - దర్శకుడు
బి.యస్. రంగా
సంగీతం
ఎ. స్. రాజేశ్వరరావు
వసంతసేన
ఈస్ట్‌మన్ కలర్

కథా సంగ్రహము

సుమారమి రెండువేల సంవత్సరాలకిందట ఉజ్జయినీ నగరం సకల కళలకూ, సర్వ సంపదలకూ నిలయమై ఖండాంతరాలలో అఖండకీర్తి నార్జించింది. ఆ నగరానికి అలంకారప్రాయమైన వసంతసేనా చారుదత్తుల ప్రణయ జీవితమే మన కథావస్తువు. వణిక్ప్రముఖుడైన చారుదత్తుడు ధనసంపన్నుడే కాక కళాధన సంపన్నుడు. వేశ్యామణి యైన వసంతసేన సంగీత నాట్య విద్యలలోనే కాక శీలంలోకూడా స్త్రీజాతికి తలమానికం. వీరిద్దరూ ఒకరి నొకరు కలుసుకొనక పూర్వమే ఉజ్జయినీ నగరం శత్రువుల హస్తగతమయింది.

ఉజ్జయినిని జయించిన పాలక మహారాజు తన బావమరది యైన శకారుణ్ణి రాజప్రతినిధిగా నియమించాడు. శకారుని వన్నీ వికార గుణాలే! ప్రత్యేకించి అతని దృష్టి వసంతసేనమీద పడింది. కాని, వసంతసేన అతణ్ణి ధిక్కరించి నిలిచింది.

స్వాతంత్ర్యాన్ని కోలుపోయిన తన ప్రజల నిమిత్తం చారుదత్తుడు తన సర్వస్వాన్ని త్యాగంచేసి నిర్ధనుడయాడు. ఆర్యకుడను మారుపేరుతో, విప్లవవీరుడై, ఇదివరకు బానిసతనం నుండి తాను విముక్తిచేసిన అనంగసేన అనే వీర వనితతో కలిసి సైన్యాలను సమీకరించాడు. శర్విలకుడనే చోరశిఖామణి ఈ సేనలకు బాసటగా నిలిచాడు.

శర్విలకుడు వసంతసేన వద్ద దాసిగా వున్న మదనికను ప్రేమించాడు. చారుదత్తుని ఇంటికి కన్నంవేసి అక్కడ వసంతసేన దాచిన నగలనే తెచ్చి మదనికను విడిపించి ఆమెను వివాహం చేసుకున్నాడు!

ఎన్ని విధాల ప్రయత్నించినా లొంగని వసంతసేనను శకారుడు అడవిలోనికి తీసుకుపోయి ఆమె గొంతునులిమి చారుదత్తునిపై ఆ నేరం మోపగా, చారుదత్తునికి మరణదండన విధించబడింది.

1. చారుదత్తుడు ఎలా రక్షింపబడతాడు?
2. వసంతసేన ఏమయింది?
3. ఉజ్జయిని మళ్లీ స్వతంత్రవాయువులు పీలుస్తుందా?
4. దుర్మార్గుడయిన శకారు డేమౌతాడు?

మొదలగు విషయములన్నీ ప్రేక్షకులు

తమ అభిమాన సినేమాహాలులోని వెండితెరపై తిలకింతురు గాక!

★

పాటలు

పాట నెం. 1

రచన : సి. నారాయణరెడ్డి   పాడినవారు : పి. బి. శ్రీనివాస్

నారుదత్త : ఓహో వసంత యామినీ యామినీ యామినీ
నిను వర్ణింతును ఏమనీ ఏమనీ ఏమనీ॥
పున్నమి జాబిలి వదనము కాగా
సన్న జాజులే నవ్వులు కాగా
కొదమ తుమ్మెదలు కురులై పూగా
కదలెను చల్లని ఆమనీ....
కదలెను చల్లని ఆమనీ, ఆమనీ ఆమనీ॥
నీ నయనమ్ములు మిలమిల మెరిసె
నా హృదయమ్మున కలువలు విరిసె
జగమే నినుగని చిగురులు వేసె
ఓ నా జీవన రాగిణీ
ఓ నా జీవన రాగిణీ రాగిణీ రాగిణీ॥
అణువూ అణువున జీవము పోసీ
మనసూ మనసున మల్లెలు కురిసీ
మోగని గళమున రాగా లొలికే
సాగవె కవితా వాహినీ,
సాగవె కవితా వాహినీ వాహినీ వాహినీ॥

పాట నెం. 2

రచన : దాశరథి   పాడినవారు : బి. వసంత

రోహసేన : బంగారు బండిలో
వజ్రాల బొమ్మతో బతేబలే
రాజులా ధాటిగా
షికారి చేతును నేను పయనమౌదును ॥బంగారు॥
అడవులైననూ, వరదలైననూ
బండి దాటుతూ సూటిగా సాగిపోవును
చుక్కలనూ చంద్రుడినీ అందుకునేను
గణగణగణ గంటలతో పరుగు తీయును ॥బంగారు॥
ఏనుగైననూ, సింహమైననూ
బండి ఢీకొని తీవిగా కదలి పోవును
కొండలనే పిండిచేసి ముందుకేగును
గలగలగల గజ్జెలతో గంతులేయును ॥బంగారు॥

పాట నెం. 3

రచన : దాశరథి   పాడినవారు : పి. సుశీల

వసంతసేన : ఏ మివ్వగలదానరా ? నాస్వామీ ?
నా తనువు నా మనసు మునుపే ఇచ్చితిరా ॥ఇంకేమివ్వ॥

హంసల నోడించు వయ్యారి నడలు
పువ్వుల శవ్వించు ముత్యాల నగవు
తలపులు చిగురించు వలపులు చిందించు
తీయని హృదయము మునుపే ఇచ్చితిరా॥

కలువల మరపించు నీలాల కనులు
మధువులు కురిపించు మధురాధరములు
అద్దాల కెనయైన ముద్దుల చెక్కిళ్లు
అందాల ఈమేను మునుపే ఇచ్చితిరా ॥ఇం కే॥

పాట నెం. 4

రచన : దాశరథి పాడినవారు : ఘంటసాల

చారుదత్త : కిలకిల నగవుల నవమోహినీ ప్రియకామినీ
సాటిలేని సొగసుల గజగామినీ ప్రియభామినీ
॥కిల కిల॥

అందము లొలికే మోమును చూచీ
జాబిల్లి సిగ్గిల్లి మేఘాల దాగెనే
వలపుల సఖీ సుందర ముఖీ
నీలాల కురులందు ఆటలాడె నాగినీ ॥కిల కిల॥

నిగనిగలాడే నీ నయనాలే
పదునైన పదివేల బాణాలు దూసెనే
తలచెద నిన్నే వలచెద నిన్నే
నీవాడ నయినానె నీలలోలలోచనీ ॥కిల కిల॥

పాట నెం. 5

రచన : శ్రీ శ్రీ పాడినవారు: ఘంటసాల, యస్. జానకి

వసంతసేన : ఇదేవేళ నా వలపు నిన్నే కోరిందీ
అదేవేళ నా తనువు నిన్నే చేరిందీ
మదీనిండే ఆనందం మనదైపోయిందీ ॥ఇదే॥

చారుదత్త : ఇదే చోట నీ సొగసు దోచుకున్నానే
అదే చోట నా మనసు దాచుకున్నానే
మదీనిండే ఆనందం మనదైపోయిందీ ॥ఇదే॥

వసంతసేన : ఇలా నన్ను చేరి అలా చూడకోయి
ఎలాగో నటించేను నీ కన్నుదోయి
ఆ వింతచూపు విరిబాణం
సైరించలేదు చెలిప్రాణం
ఓ సుందరా నా ముందరా
ఈ తొందరెందుకోయీ ॥ఇదే॥

చారుదత్త : పసందయిన రేయి ప్రసాదించెహాయి
సదా నిన్నె ఆశించె నా కన్నుదోయి
అందాలు చిందు జవరాలా
సందేహ మేల ప్రియురాలా
నీ రూపమే మణిదీపమై
వెలిగించు యుగయుగాలా

వసంతసేన : ఇదే వేళ నావలపు నిన్నె కోరిందీ

చారుదత్త : అదేవేళ నా తనువు నిన్నే చేరిందీ

ఇరువురూ : మదీనిండే ఆనందం మనదైపోయిందీ–

పాట నెం. 6

రచన : కొసరాజు   పాడినవారు : మాధవపెద్ది, స్వర్ణలత

శర్విలక, మదనిక : ఇద్దరికి ఈడు జోడు కుదిరెను యిక జూడు
నడుమనున్న ఇనుప గోడ లెగిరిపోయె నేడు

మదనిక : తీయతీయగా ఆశలు పొంగులెత్తుచున్నవి

శర్విలక : హాయిహాయిగా మనసులు కలసి పోతు వున్నవి
॥ఇద్దరి॥

దినదినము మన ప్రేమ దిగజారిపోకుండా
చూచుకోవలెగదే చినదానా
వలపు దాచుకోవలెగదే చినదానా

మదనిక : కొత్త వింతౌతుంది పాతరోతవుతుంది
కాచుకోవలెనోయి చినవాడా
మనసు దోచుకోవలెనోయి చినవాడా ॥ఇద్దరి॥

శర్విలక : పక్క చూపుల్తోటి భయము కొన్నాళ్ళు
పలకరింపగ సిగ్గు కొన్నాళ్ళు – నిన్ను
పలకరింపగ సిగ్గు కొన్నాళ్ళు–

మదనిక : స్వేచ్ఛచిక్కె యిపుడు మన బ్రతుకుబాటలో
జలజలా కురిసింది విరిజల్లు
ఆహా ! కలకలా నవ్వినవి మన కళ్లు ॥ఇద్దరి॥

శర్విలక : మూడుముళ్లు మనకు పడ్డప్పుడూ –
మొగుడు పెళ్ళాలనీ ముద్ర వున్నప్పుడూ

మదనిక : చీకు చింతయేల మన కిప్పుడూ
యింక అనుమానములు వద్దు మన కెప్పుడూ
॥ఇద్దరి॥

పాట నెం. 7

రచన : కొసరాజు — పాడినవారు : ఎస్. జానకి, పి. లీల

అనంగసేన : దిగరా దిగరా నాగన్నా
మదనిక : ఎగిరి పడకురా నాగన్నా
అనంగసేన : పుట్టలో వున్నా నాగన్నా
మదనిక : బుట్టలో వుంటివి లేరన్నా — దిగరా॥
మదనిక : తాడినెక్కువా డున్నాడంటే
తలదన్నేవా డున్నాడు
అనంగసేన : బుసగొట్టేవా డున్నాడంటే
కసిదీర్చేవా డున్నాడూ — దిగరా॥
అనంగసేన : మోసగాడు వక డున్నాడంటే
వేషగాడు పైనున్నాడు
మదనిక : ఉబ్బిపోయి తబ్బిబ్బులా వుంటే
దెబ్బకు దెబ్బే నన్నాడూ — దిగరా॥
మదనిక : తిరుగుడు బడ్డది చూడన్నా
నీ పరవడి చెల్లదు పదరన్నా
కానికాలము వచ్చినప్పుడూ
కళ్ళు మూతబడు గదరన్నా — దిగరా॥

పాట నెం. 8

రచన : దాశరథి — పాడినవారు : ఘంటసాల, ఎస్. జానకి

ఆర్యక : ఓ సుందరీ.... ఓ సుందరీ....
అనంగసేన : ఎవరో పిలిచేరు, ఎవరో తలిచేరు,
ఆర్యక : కొండలన్నీ వెదికేను
కోనలన్నీ తిరిగేను
చెలియా ! సఖియా ! నీకోసమే
రావె వయారీ ! నా వలపు మయూరీ
నవ్వులు చిందించి నటియించవే ॥
అనంగసేన : చెంతజేర రావోయి
చింత దీర్చి పోవోయి
వయసూ సొగసూ నీ కోసమే
నేడే వసంతం ఈ జగమున విరిసే
నేడే వసంతం నా మనసున విరిసే
కోయిల కొమ్మల్లో కోయన్నది ॥
ఆర్యక : ఝుమ్మని రాగాలు పాడేను భ్రమరం
కమ్మని తేనెల నందించు కుసుమం,
జల జల నాట్యాల ప్రవహించు నదులు
పొగరు కౌగిట చేరేను తుదకు .

అనంగసేన : నెలరాజు నేవేళ పిలిచేను కలువ
కలువకై జాబిల్లి కదిలి వచ్చేను
వలచిన చెలికాని తలచేను చెలియ
చెలియను మురిపించ చేరేను ప్రియుడు
ఆర్యక : నిజమైన అనురాగ మదియే కదా
అనంగసేన : నిజమైన అనురాగ మదియే కదా।

పాట నెం. 9

రచన : దాశరథి పాడినవారు : పి. సుశీల

వసంతసేన : ఎదురు చూసిన చూచినరేయి
ఇపుడె యిపుడె వచ్చినదోయి
మా ఆశలన్ని తీరేవేళ
లోకమెల్ల మారేవేళ ॥ఎదురు॥
పంజరానగల ఓ చిలుకా
పరుగు తీయవే పై పైకి
మనను అడ్డుపెట్టేవారు
నేడు జగములో నేలేరు ॥ఎదురు॥
చల్లనైన గంధము చల్లి
మల్లెపూల బంధము వేసి
లేతలేత కౌగిలిలోన
చూపింతెద స్వర్గము నేడే ॥ఎదురు॥
మధువుతోటి మరిపించెదను
మువ్వలతో మురిపించెదను
నిన్ను కదలనీయను నేను
నిన్ను విడువలేను నేను ॥ఎదురు॥

నేపథ్యగీతం :

పాట నెం. 10

రచన : శ్రీ శ్రీ పాడినవారు : మాధవపెద్ది సత్యం & కోరస్

వసంత సుమమే వాడిపోయెనా ?
విషాద మొకటే మిగిలిపోయెనా ?
నిరపరాధికే మరణదండనా ?
ధరణిలో ధర్మం నశించెనా ?
కళాజ్యోతియే ఆరిపోయెనా ?
ఇలలో న్యాయం హరించెనా ?
పుణ్యకోటియే ఓడిపోయెనా ?
పాపకర్మమే జయించెనా ?

నటీనటులు : ఏ. నాగేశ్వరరావు, ఎస్.వి. రంగారావు, రేలంగి, సత్యన్నారాయణ, సి హెచ్. నారాయణరావు, బాలకృష్ణ మోదుకూరి సత్యం, భీమరాజు, ఓ. ఎస్. ఆర్. ఆంజనేయులు, వల్లం నరసింహారావు, విశ్వనాథం, సుబ్రహ్మణ్యం చౌదరి, పద్మిని, కృష్ణకుమారి, అంజలీదేవి, గిరిజ, సూర్యకళ, బేబి ప్రశాంతి

సాంకేతిక నిపుణులు :

మాటలు : సదాశివ బ్రహ్మం

పాటలు : దాశరథి, కొసరాజు, సి. నారాయణరెడ్డి, శ్రీ శ్రీ

సంగీతం : యస్. రాజేశ్వరరావు

నేపథ్య గాయకులు : ఘంటసాల, పి.బి. శ్రీనివాస్, మాధవపెద్ది, పి. సుశీల, ఎస్. జానకి, పి. లీల, బి. వసంత

నృత్యం : హీరాలాల్, చిన్నీ – సంపత్, ఏ. కె. చోప్రా

కళ : సుఖేందురాయ్, వాలి

కాస్ట్యూమ్ : వాలి, తమ్మ

దుస్తులు : వి. యన్. మూర్తి

మేకప్ : పోతరాజు, ధనకోటి, కె. వి. షణ్ముగం, సత్యం

స్టంట్స్ : శ్రీ॥ శ్రీ॥ పి. ఎ. పులికేశి, మారి, త్యాగరాజన్

కలర్ ప్రాసెసింగ్ : జెమినీ కలర్ లేబరేటరీస్

శబ్దగ్రహణము : యస్. శేషాద్రి, బి. యస్. శానణ్ణ

ఛాయాగ్రహణము : బి. యస్. రంగా, బి. యన్. హ[illegible]స్

నిర్మాణ నిర్వహణ : ఏ. కె. శ్రీనివాసన్

కూర్పు : పి. జి. మోహన్, ఎం. దేవేంద్రనాథ్, టి. చక్రపాణి

సంయుక్త దర్శకులు : టి. దయాసాగర్, కె. ధర్మరాజు

నిర్మాత, దర్శకుడు : బి. యస్. రంగా

డిస్ట్రిబ్యూటర్స్ : నవయుగ ఫిలిమ్స్ విజయవాడ, గుంతకల్, సికిందరాబాద్.

మైసూర్ : వీనస్ మూవీస్, బెంగుళూరు

"స్వతంత్ర" విజయవాడ - 4.

వెల : 10 పైసలు